**ICRISAT** Science with a human face — International Crops Research Institute for the Semi-Arid Tropics

**For more information, please contact:**

Showkat Rather at +91 8978882187 or r.showkat@cgiar.org

Ram Dhulipala at +91 40 30713237 or R.Dhulipala@cgiar.org

Juhee Ahmed at +91 9885212092 or juheea@microsoft.com

FOR IMMEDIATE RELEASE

# *మారుతున్న వాతావరణ పరిస్థితుల వేళ రైతులకు సహాయమందించనున్న డిజిటల్ అప్లికేషన్లు*

హైదరాబాద్, ఇండియా, 09 జూన్ 2016 : భారతదేశం,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రైతుల కొరకు వ్యక్తిగతీకరించిన విలేజ్ అడ్వైజరీ డ్యాష్‌బోర్డ్‌తో కూడిన నూతన విత్తు ( సోవింగ్ ) అప్లికేషన్, వ్యవసాయ రంగంతో పాటుగా చిన్న, సన్నకారు రైతుల అభివృద్ధికు అవసరమైన సమాచారం ఇస్తుందని ఆశిస్తున్నాం.

సోవింగ్ యాప్ రైతులు పూర్తిసాయి సాగు చేయడంలో సహాయపడటంతో పాటుగా వాతావరణ పరిస్థితులపై ఆధారపడి రైతులు విత్తనాలు నాటడానికి అత్యుత్తమ సమయం తెలుపడం, భూమి మరియు ఇతర సూచనలు చేయడం వంటివి చేస్తుంది. ఇంటర్నేషనల్ క్రాప్స్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఫర్ ద సెమీ –అరిడ్ ట్రాపిక్స్ (ఇక్రిసాట్), మైక్రోసాఫ్ట్ మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భాగస్వామ్యంతో ఇది సాధ్యమవుతుంది. ఈ విప్లవాత్మక డిజిటల్ టూల్స్‌ను ఇక్రిసాట్ విడుదల చేసింది. మైక్రోసాఫ్ట్ ఈ టూల్స్‌ను అభివృద్ధి చేసింది. పర్సనలైజ్డ్ విలేజ్ అడ్వైజరీ డాష్ బోర్డ్‌ను ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ ప్రైమరీ సెక్టార్ మిషన్ (ఏపీపీఎస్ఎం)–రైతుకోసం అధికారులు ఆయా కార్యక్రమాలను అత్యుత్తమంగా నిర్వహించే రీతిలో తీర్చిదిద్దారు.

‘‘దూరమైన ఎంతో సమాచారాన్ని దగ్గర చేయడంతో పాటుగా ఓ ఎనలిటికల్ టూల్‌ను అభివృద్ధి చేయాల్సిన అత్యవసర ఆవశ్యకత ఉంది. ఈ టూల్ పూర్తిస్థాయిలో ఉండటంతో పాటుగా రైతులకు కచ్చితమైన అంచనాలను అందించే రీతిలో ఉండాల్సిన అవసరం ఉంది. చిన్నకారు రైతుల జీవితాలతో పాటుగా వారి ఆదాయం కూడా మెరుగుపరిచేందుకు మైక్రోసాఫ్ట్‌తో కలిసి పనిచేస్తుండటం పట్ల మేం చాలా ఆనందంగా ఉన్నాం మరియు ఈ భాగస్వామ్యం మా డిజిటల్ అగ్రికల్చర్ కార్యక్రమాన్ని భారీగా వృద్ధి చేస్తుంది’’ అని డాక్టర్ డేవిడ్ బెర్గ్విన్‌సన్, డైరెక్టర్ జనరల్ –ఇక్రిసాట్ అన్నారు.

మైక్రోసాఫ్ట్ కోర్టనా ఇంటిలిజెన్స్ సూట్‌ను ఇక్రిసాట్ స్వీకరించింది. దీనితో పాటుగా మెషీన్ లెర్నింగ్ (ప్రత్యేకంగా ప్రోగ్రామ్ చేయబడనప్పటికీ కంప్యూటర్స్ నేర్చే సామర్థ్యం కలిగిఉంటాయి) మరియు బీఐ లేదా బిజినెస్ ఇంటిలిజెన్స్, రైతులు మరియు ప్రభుత్వ అధికారులకు సాంకేతిక సాధికారిత ఇవ్వడంతో పాటుగా రాష్ట్రంలో డిజిటల్ వ్యవసాయ విధానాలను ప్రోత్సహిస్తుంది.

ఈ డెవలప్‌మెంట్ గురించి అనిల్ భన్సాలీ, మేనేజింగ్ డైరెక్టర్, మైక్రోసాఫ్ట్ ఇండియా (ఆర్ అండ్ డీ)ప్రైవేట్ లిమిటెడ్ మాట్లాడుతూ ''మా సాంకేతికత ద్వారా రైతులపై ప్రభావం చూపడానికి ఇక్రిసాట్ పడుతున్న తపనకు సహకారం అందించడానికి మేం సిద్ధంగా ఉన్నాం. భారతదేశ ఆర్థికాభివృద్ధికు అత్యంత కీలకమైన తోడ్పాటును వ్యవసాయం అందిస్తుంది. వ్యవసాయ రంగంలో నూతన విధానాలను అనుసరించడం వల్ల వ్యవసాయ విధానాలు మరింత బలోపేతం అవుతాయి. సోవింగ్ యాప్ మరియు పర్సనలైజ్డ్ ఎడ్వైజరీ డాష్‌బోర్డ్‌లను శక్తివంతమైన క్లౌడ్ ఆధారిత ఊహాజనిత విశ్లేషణలు చేయడం ద్వారా రైతులకు అత్యంత కీలకమైన సమాచారం అందించడం మరియు పంట లోపాలను తగ్గించడం, దిగుబడి వృద్ధి చేయడం తద్వారా రైతులకు ఒత్తిడి తగ్గించి అత్యుత్తమ ఆదాయం కల్పించడం చేయనున్నాం. మైక్రోసాఫ్ట్ అజ్యూర్ మెషీన్ లెర్నింగ్ యొక్క సామర్థ్యం పట్ల మేం గట్టి విశ్వాసంతో ఉన్నాం మరియు శక్తివంతమైన బీఐ ద్వారా వ్యవసాయంలో మాత్రమే సమర్థత తీసుకురావడం కాకుండా ఆరోగ్యసంరక్షణ, విద్య తదితర అంశాలలో కూడా దీనిని సాధ్యం చేస్తుంది. డిజిటల్ వ్యవసాయ ఆరంభానికి ఇది అత్యుత్తమ ప్రారంభం మరియు బహుళ విధాలుగా ఇది ప్రయోజనం కలిగిస్తుంది. ప్రభుత్వాలు మరియు వాటాదారులు రైతులకు బహుళ పరిష్కారాలను అందించే రీతిలో టెక్నాలజీ సామర్థ్యంను అన్‌లాక్ చేస్తున్నారు'' అని అన్నారు.

సోవింగ్ అప్లికేషన్ అత్యంత శక్తివంతమైన ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వినియోగించుకుంటుంది. దీనికి సంబంధించిన వాతావరణ అంచనాలను యుఎస్‌ఏకు చెందిన వేర్ ఐఎన్‌సీ అందిస్తుంది. గత 45 సంవత్సరాల వర్షపాతం వివరాలతో పాటుగా 10 సంవత్సరాలుగా కర్నూలు జిల్లాలోవేరుశెనగ విత్తన విధానం పెరుగుతున్న తీరుకు సంబంధించిన వివరాలు కూడా ఉంటాయి. ఈ సమాచారం ఆధారంగా అంచనాలు నిర్మించడంతో పాటుగా విత్తనాలు నాటడానికి రైతులకు పూర్తి అనుకూలమైన వారం గురించి మార్గనిర్దేశకత్వం చేస్తారు. రైతు కోసం ప్రాజెక్ట్ కొరకు సేకరించిన ఇతర సమాచారంతో దీనిని మిళితం చేసినప్పుడు ఇది అత్యుత్తమ సమాచారం నిర్దేశించడంతో పాటుగా రైతులకు ఊహాత్మక నమూనాలను నిర్మిస్తుంది.

అదే రీతిలో, మైక్రోసాఫ్ట్ అభివృద్ధి చేసిన పర్సనలైజ్డ్ విలేజ్ అడ్వైజరీ డాష్‌బోర్డ్ పలు వాతావరణ అంశాలకు సంబంధించి ఇన్‌స్టెంట్ ఓవర్‌వ్యూ అందిస్తుంది. వీటి ద్వారా ఆరోగ్యకరమైన దిగుబడి కనుగొనవచ్చు. ఇటీవలనే ఆవిష్కరించిన పైలెట్ మోడల్‌లో, విత్తన తేదీకు సంబంధించిన సమాచారాన్ని రైతులకు తెలుగులో ఎస్‌ఎంఎస్ రూపంలో పంపారు. రాష్ట్రంలోని 13 జిల్లాల్లో డాటాను మాన్యువల్‌గా రైతుకోసం ప్రాజెక్ట్ కొరకు నియమించబడిన ఇక్రిసాట్ ఫీల్డ్ ఆఫీసర్లు కలెక్ట్ చేసి దానిని మైక్రోసాఫ్ట్ అజూర్ క్లౌడ్‌కు అప్‌లోడ్‌చేశారు. శక్తివంతమైన బిజినెస్ ఇంటిలిజెన్స్ (బీఐ) టూల్స్ వినియోగించి, ఈ డ్యాష్‌బోర్డ్ అత్యంత కీలకమైన మెళకువలను భూ ఆరోగ్యం, ఎరువుల సిఫార్సులు, ప్రపంచంలో అత్యుత్తమ వాతావరణ పరిశోధనా వ్యవస్థలు మరియు అంతర్జాతీయ వాతావరణ అంచనా నమూనాల ఆధారంగా అందుబాటులోని ఏడు రోజుల వాతావరణ అంచనాలు తెలుపుతుంది. ఈ సమాచారాన్ని అనంతరం గ్రామస్థాయిలో అత్యంత సాధ్యమైన కచ్చితత్వం కొరకు సమీక్షించడంతో పాటుగా చిన్నకారులు రైతులు ఈ వాతావరణ పరిస్థితులను ఎదుర్కొని అత్యుత్తమ నిర్ణయాలు తీసుకోవడంలో సహాయపడతారు.

రైతుకోసం కొరకు సాంకేతిక బాక్‌స్టాపింగ్‌ను ఇక్రిసాట్ అందిస్తుంది. దీనిద్వారా 2022 సంవత్సరం నాటికి అత్యుత్తమ పనితీరు కనబరిచిన మూడు రాష్ట్రాల్లో ఒకటిగా నిలుపనుంది. ఈ టెక్నికల్ ఇన్‌పుట్స్‌లో 13 జిల్లాల్లో ప్రతి చోటా 10000 హెక్టార్లలో ఏర్పాటుచేసిన లెర్నింగ్ పైలెట్ సైట్లు కూడా ఉంటాయి; అప్‌గ్రేడింగ్ సాయిల్ ఎనాలిసిస్ లేబరేటరీస్; ప్లానింగ్ కొరకు టెక్నికల్ సపోర్ట్; అలాగే పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం ద్వారా చిన్న కమతాల రైతులకు లబ్ధి కలిగించే ఇన్‌క్లూజివ్ మార్కెట్-ఓరియెంటెడ్ డెవలప్‌మెంట్ (ఐఎంఓడీ) వ్యూహం; మరియు రాష్ట్రంలో ప్రైవేట్ పెట్టుబడులు ప్రోత్సహించడం ఉన్నాయి.

*నోట్స్ టు ఎడిటర్ ః*

రైస్ బౌల్ ఆఫ్ ఇండియాగా అత్యంత ప్రాచుర్యం పొందిన ఆంధ్రప్రదేశ్ ప్రస్తుతం తీవ్రవర్షాభావ పరిస్థితులతో పాటుగా వాతావరణ మార్పుల సవాళ్లను ఎదుర్కొంటుంది. ఈ సవాళ్లకు తగిన పరిష్కారాలను అందించడానికి రాష్ట్ర ప్రైమరీ సెక్టార్ మిషన్ (ఏ) వృద్ధి చేయబడిన ఉత్పాదకత; బీ) నీటి సంరక్షణ మరియు మైక్రో ఇరిగేషన్ ద్వారా నీటి ఎద్దడి నివారణ సీ)సాగు తరువాత నిర్వహణ వృద్ధి చేయడం; డి) ప్రాసెసింగ్, వాల్యూ ఎడిషన్ సామర్థ్యం మరియు గుర్తించబడిన పంటలకు సరఫరా చైన్ ఏర్పరచడం వంటివి కోరుతుంది.

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు, గౌరవనీయ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు 17జనవరి 2015వ తేదీన ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ డేవిడ్ బెర్గ్విన్‌సన్‌ను కలుసుకున్నప్పుడు చిన్న మరియు సన్నకారు రైతులకు సహాయపడేందుకు ఉన్న అవకాశాలలో నూతన సాంకేతికతల వినియోగం గురించి చర్చించారు. రాష్ట్రంలో రైతులను చేరుకునేందుకు స్మార్ట్ విలేజ్ క్యాంపెయిన్ ప్రారంభిస్తున్నామని తద్వారా రైతులకు వైర్‌లెస్ కనెక్టివిటీ అందిస్తున్నామని కూడా చెప్పారు.

డాక్టర్ బెర్గ్విన్‌సన్ నూతన ఐసీటీ-మీడియేటెడ్ ఇన్నోవేషన్ల గురించి ప్రస్తావించడంతో పాటుగా స్టేక్‌హోల్డర్స్‌కు నూతన వ్యవసాయ ఆవిష్కరణలు అందించడం గురించి తెలిపారు అలాగే ప్రైమరీ సెక్టార్ మిషన్ కొరకు ఇక్రిశాట్ పూర్తిగా సహాయసహకారాలు అందిస్తుందన్నారు.

2014వ సంవత్సరంలో రైతుకోసం వ్యూహాన్ని ఇక్రిశాట్ సిద్ధం చేసింది.

http://www.aponline.gov.in/apportal/Strategy%20Paper.html

http://www.icrisat.org/newsroom/latest-news/happenings/happenings1644.htm#1

రాష్ట్రంలోని 13 జిల్లాల్లోనూ, తులనాత్మక ప్రయోజనాలను మ్యాపింగ్ చేశారు. దీనిని అనుసరించి, జిల్లా స్థాయి వ్యూహాలను గుర్తించారు, అందువల్ల రాబోయే ఐదేళ్లలో, ఆంధ్రప్రదేశ్‌లో రెండెంకల వృద్ధి సాధ్యం కానుంది,.

ప్రతి జిల్లాలోనూ 10వేల హెక్టార్లను ఆయా మండలాలు లేదా అడ్మిన్‌స్ట్రేటివ్ డివిజన్లలో గుర్తించడంతో పాటుగా 4-5 గ్రామాలు (దాదాపు 2వేల హెక్టార్లు ఒక్కో గ్రామంలో) మరియు 100-200 మంది రైతులును గుర్తించారు. జిల్లా వ్యూహం అనుసరించి, ఇక్రిశాట్ ఈ రైతులతో కలిసి పనిచేయడంతో పాటుగా తమ శాస్త్రీయ జ్ఞానాన్ని వారికి అందిస్తుంది. ఇక్కడ ప్రధాన లక్ష్యం వర్కింగ్ మోడల్‌ను ప్రదర్శించడం. అందువల్ల ఇతరులు

ఇక్కడ వచ్చే పాజిటివ్ ఫలితాలను స్వీకరిస్తారు. అందువల్ల ఈ వ్యూహం అందరికీ సరిపోయే రీతిలో ఉంటుంది. ప్రాజెక్ట్ ఏరియాలో ఫీల్డ్ ఆఫీసర్లను నియమించడంతో పాటుగా ఎంట్రీ పాయింట్ యాక్టివిటీ వద్ద సమాచారం అందిస్తారు. వీటిలో భూసార పరీక్ష/ విశ్లేషణ మరియు భూ ఆరోగ్య కార్డు, ఎరువుల వినియోగం వంటివి ఉంటాయి. ఈ గ్రామాలలో బేస్ లైన్ సర్వేలను చేయడంతో పాటుగా భూమి, సామాజిక, పంటలు మొదలైన సమాచారం సేకరిస్తారు. ఇప్పుడు పంటకు సంబంధించిన పూర్తి సమాచారంతో పాటుగా దిగుబడి వివరాలను కూడా నెలనెలా ఫీల్డ్ ఆఫీసర్లు సేకరించి దానిని ఇక్రిశాట్‌కు పంపుతారు. ఈ సమాచారం ప్రవేశపెట్టి, నెలసరి అభివృద్ధి గుణించడంతో పాటుగా దానిని రాష్ట్ర ముఖ్యమంత్రికు పంపుతారు అలాగే ఇక్రిశాట్ నిర్వహిస్తున్న రైతుకోసం ప్రాజెక్ట్ వృద్ధి చెందుతున్నది వివరిస్తారు.

*ఇక్రిశాట్ గురించి :*

ఇంటర్నేషనల్ క్రాప్స్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఫర్ ద సెమీ -అరిడ్-ట్రాపిక్స్ (ఇక్రిశాట్) అనేది లాభాపేక్ష లేని, రాజకీయేతర సంస్థ. ఇది ఆసియా, సబ్-సహారన్ ఆఫ్రికాలలో అభివృద్ధి కొరకు వ్యవసాయ పరిశోధనను విస్తృతశ్రేణి భాగస్వాముల ద్వారా ప్రపంచవ్యాప్తంగా చేస్తుంది. 55 దేశాలలో 6.5 మిలియన్ చదరపు కిలోమీటర్ల భూమిని కవర్‌చేయడంతో పాటుగా సెమీ-ఆరిడ్ ట్రాపిక్స్ లో 2 బిలియన్ మంది ప్రజలు ఉన్నారు. వీరిలో 644 మిలియన్ల మంది నిరుపేదలు. ఇక్రిశాట్ ఆవిష్కరణలు డ్రై ల్యాండ్ పేదలు దారిద్ర్యం నుంచి సంపద వైపు పయనించేలా చేయడంలో సహాయపడ్డాయి. అదే సమయంలో మార్కెట్ రిస్క్స్- ఇన్‌క్లూజివ్ మార్కెట్ ఓరియెంటెడ్ డెవలప్‌మెంట్ (ఐఎంఓడీ)గా దీనిని పిలుస్తున్నారు - ద్వారా మార్కెట్స్‌ను నియంత్రిస్తుంది. ఇక్రిశాట్ ప్రధాన కార్యాలయం పటాన్‌చెరు, హైదరాబాద్, తెలంగాణా, ఇండియా వద్ద ఉంది. రెండు ప్రాంతీయ హబ్స్ మరియు ఆరు కంట్రీ ఆఫీసులు సబ్-సహారన్ ఆఫ్రికా లో ఉన్నాయి. సీజీఐఏఆర్ కన్సోర్టియంలో ఇది సభ్యత్వం కలిగి ఉంది.

About ICRISAT: www.icrisat.org; For ICRISAT's scientific information see: http://EXPLOREit.icrisat.org

సీజీఐఏఆర్ అనేది ఆహార భద్రత భవిష్యత్ కొరకు అంతర్జాతీయ వ్యవసాయ పరిశోధనా భాగస్వామ్యం. దీని సైన్స్‌ను 15 పరిశోధనా సెంటర్లు ముందుకు తీసుకువెళ్తాయి. వీరు సీజీఐఏఆర్ కన్సోర్టియంలో భాగస్వాములు. వందలాది మంది భాగస్వామ్య సంస్థల సహకారం వీరికి ఉంటుంది. మరింత సమాచారం కొరకు www.cgiar.org చూడవచ్చు